ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.04.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ గడువు రేపటితో ముగియనుండటంతో, ప్రధాన రాజకీయ పార్టీలు రాష్ట్రంలో ప్రచారాన్ని ఉధృతం చేశాయి.
2. రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఓటర్ల కోసం ఎన్నికల సంఘం 35 వేల 808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది.
3. మే 2 ,3 తేదిల్లో హోం ఓటింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామని సంయుక్త ఎన్నికల ప్రధానాధికారి సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.
4. తెలంగాణలో పలు చోట్ల ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈవేళ , రేపు కూడా ఎండ తీవ్రతలు అధికంగా ఉంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**లీడ్ ఎన్నికలు**

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ గడువు రేపటితో ముగియనుండగా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. మొత్తం 17 లోక్ సభ నియోజకవర్గాల్లో 893 నామినేషన్లు దాఖలు కాగా 625 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆమోదించిన నామినేషన్లలో అత్యధికంగా మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో 53 , అతి తక్కువగా ఆదిలాబాద్ లో 13 ఉన్నాయి. మరోవైపు వివిధ నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీల ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుంచి అగ్ర నాయకులు ఒక వైపు , అభ్యర్థులు ఒక వైపు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు రెండు , మూడు ఎన్నికల

సభలు నిర్వహిస్తుండగా, బిజెపి నుంచి రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ అగ్రనేతలు కూడా ప్రచార సభలకు హాజరవుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల తరుపున పార్టీ అదినేత , మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరారావు బస్సు యాత్ర జోరుగా సాగుతోంది. రోజుకు మూడు , నాలుగు చోట్ల ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు తమతమ నియోజకవర్గాల్లో రోడ్ షోలు, ర్యాలీలు, విధి సమావేశాల ద్వారా ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. అటు ఆంధ్రప్రదేశ్ లో కూడా లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది.

డెస్క్

**ఎన్నికల ఏర్పాట్లు**

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు ఎన్నికల సంఘం పటిష్టమ్న ఏర్పాట్లు చేస్తోంది. 3 కోట్ల 32 లక్షల మంది ఓటర్ల కోసం 35 వేల 808 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. గత నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లు వేసిన కేంద్రాల్లోనే ఈసారి కూడా ఓట్లు వేయవచ్చని ఎన్నికల సంఘం పేర్కొంది. త్వరలోనే ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఈవిఎంలు కేటాయిస్తామని తెలిపింది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ పూర్తవుతుందని అయితే ఆ సమయాన్ని పెంచాలని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన వినతులను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని పేర్కొంది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే 155 కంపెనీల సాయుధ బలగాలు రాష్ట్రానికి చేరుకోగా , మరో 50 కంపెనీలను కేటాయించాలని ఎన్నికల సంఘం కోరింది. లోక్ సభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేందుకు 2 లక్షల 80 వేల మంది ఉద్యోగులు నమోదు చేసుకున్నారు. వారిలో 80 శాతం మంది తమ సొంత నియోజకవర్గాల్లోనే ఓటు వేసేందుకు ఆప్షన్ కోరారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు 3 రోజుల పాటు అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. అలాగే ఇంటి నుంచి ఓటు వేసేందుకు 24 వేల 974 మంది నమోదు కాగా వారిలో 11 వేల 238 మంది 85 సంవత్సరాలు పైబడిన వారు , 11 వేల 904 మంది దివ్యాంగులు ఉన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపధ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద

షామియానాలు వేయాలని , అందుబాటులో ఉంటే కూలర్లు లేదా పెడస్టల్ ఫ్యాన్లు ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం కలెక్టర్లను ఆదేశించింది. ఈసారి రాష్ట్రం మొత్తంమీద 5 వందల వరకు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.

డెస్క్

**HOME VOTING:**

రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్ సభ నియోజక వర్గాలలో వచ్చే నెల 2-3 తేదీలలో హోమ్ వోటింగ్ ప్రారంభిస్తున్నట్లు జాయింట్ CEO సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో ఈరోజు పోలింగు ఏర్పాట్లపై మాట్లాడుతూ... దాదాపు 25 వేలమంది హోమ్ వోటింగు కోసం ఫాం- D ద్వారా దరఖాస్తు చేసుకున్నారని , వీరిలో అర్హత ఉన్నవారిని హోమ్ ఓటింగు జాబితాలో చేర్చామని తెలిపారు. ఐదారు రోజుల పాటు హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

(Sound Byte- సర్ఫ రాజ్ అహ్మద్)

**-------MSL**

**బండి సంజయ్**

స్వదేశీ భారతీయ జనతా పార్టీకి , విదేశీయుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ బిజెపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు . కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తూ కరప్రతాలను అందజేశారు . మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ , మళ్లీ మోదీయే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు . అనంతరం మీడియాతో మాట్లాడుతూ , బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఏనాడూ ప్రజల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు.

(PTC)

**కోమటిరెడ్డి**

కాళేశ్వరం అవినీతిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు జైలుకు వెళ్లడం ఖాయమని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే , భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు . పదేళ్ల పాటు కేసీఆర్ చేసిన అవినీతి అంతా బయటకు తీస్తామని ఆయన జనగామలో ఎన్నికల ప్రచార ర్యాలీలో అన్నారు . అన్ని వర్గాల సంక్షేమానికి ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన అన్నారు . ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు.

(PTC)

**ఎండలు**

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. నిన్న కరీంనగర్ , నల్గొండ, ములుగు, జగిత్యాల జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచిర్యాల , ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో 44.5 నుంచి 44.9 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలము నమోదయ్యాయి. హైదరాబాద్ లోని మూసాపేట్ లో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈవాళ , రేపు కూడా ఎండ తీవ్రత కొనసాగుతుందని, పలు జిల్లాల్లో సాయంత్రం వేళ ఈదురుగాలులు , మెరుపులతో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కరిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

డెస్క్

**సిరిసిల్ల ఎండలు**

రోజురోజుకు పెరుగుతున్న ఎండతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరెంజ్ జోన్ లో వెళ్లింది. ఎప్పుడు రద్దీగా ఉండే సిరిసిల్ల , వేములవాడ పట్టణాలు మండుటెండతో నిర్మానుశ్యంగా మారాయి. చెరువుల్లో చేపలు చనిపోతున్నాయి. కూలీలు పనుల్లోకి వెళ్లలేకపోతున్నారు. వీధి వ్యాపారులు మధ్యాహ్నం అమ్మకాలు కొనసాగించలేకపోతున్నారు.

పిటిసి, సిరిసిల్ల

**వేసవి దుక్కులు**

వేసవి దుక్కులు అనేవి వ్యవసాయంలో ఒక ముఖ్యమైన పద్ధతని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. ఈ పద్ధతిలో, రైతులు వేసవి కాలంలో తమ పొలాలను లోతుగా దున్నుతారని , దీని వలన భూమిలోని మట్టికి గాలి , సూర్యరశ్మి అందుతుందని ఆయన అన్నారు . కలుపు మొక్కలు , కీటకాలు నశించి , పంటకు హానికరమైన వ్యాధులు తగ్గుతాయన్నారు. భూమిలోని సూక్ష్మజీవులకు ఈ పద్ధతి మంచిదిని , ఇది భూమిని సారవంతమైనదిగా మారుస్తుందని తెలిపారు . భూమిలో నీరు సమర్థవంతంగా నిల్వ ఉండి , వర్షాలు పడినప్పుడు నీటి నిల్వ మెరుగుపడుతుందని అన్నారు. రైతులు ఈ పద్ధతిని అవలంభించి తమ పొలాలను సారవంత మైనవిగా మార్చుకోవాలని ఆయన సూచించారు.

(PTC)

**కోర్టు డిజిటలైజేషన్**

రాష్ట్రంలో అన్ని జిల్లా కోర్టులను త్వరలోనే డిజిటలైజేషన్ చేసేందుకుకు ప్రయత్నిస్తున్నామని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన అధునాతన 5 కోర్టుల భవనాన్ని హైకోర్టు జడ్జీలు వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ్ సేన్ రెడ్డి లతో కలిసి నిన్న సాయంత్రం ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా జస్టిస్ అలోక్ ఆరాధే మాట్లాడుతూ ... కోర్టుల డిజిటలైజషన్ లో నల్గొండ రెండవదని , పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.

(PTC)

**బెల్ట్ షాపులు**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల డి .ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం

చేశారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాలు , పట్టణాల్లో ఉన్న మద్యం బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించి 96 కేసుల్లో నాలుగు లక్షల 60 వేల రూపాయలు విలువైన 760 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

(PTC)

**వరంగల్**

గ్రేటర్ వరంగల్ లో గృహ , వాణిజ్య సముదాయాల ఆస్తి పన్నుల చెల్లింపు పై ఐదు శాతం పన్ను రిబేట్ పొందడానికి కేవలం మూడు రోజులే గడువు మిగిలి ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే కోరారు .. ఈరోజు ఆదివారం కూడా బ వరంగల్ నగర పాలక వ్యాప్తంగా ఉన్న ఈ సేవ కేంద్రాలు పనిచేస్తాయని, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

(PTC)

**కేజీబీవీ**

నిర్మల్ జిల్లాలో కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంతోషం వ్యక్తం చేశారు . ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం 88.42 శాతం, ఇంటర్ రెండవ సంవత్సరం 93.06 శాతంతో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

(PTC)

**పౌరసరఫాలు**

మర ఆడించిన బియ్యాన్ని నిర్దేషిత గడువులోగా ఇవ్వని మిల్లర్లకు జరిమానా విధించాలని పౌరసరఫరా శాఖ నిర్ణయించింది. 2022-23 వానాకాలం పంటకు సంబంధించి కష్టమ్ మిల్లింగ్ రైస్ – సిఎంఆర్ లో 453 మంది మిల్లర్లు బకాయి పడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులను ఆదేశించింది. తుది గడువు ఈ ఏడాది ఫిబ్రవరి 29వ

తేది దాటినా ఆ మిల్లర్లు దాదాపు 2 వందల లక్షల టన్నుల బియ్యాన్ని అందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.
డెస్క్

**మెట్రో రైలు**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణలో భాగంగా నాగోలు నుంచి చంద్రాయణగుట్ట మీదుగా శంషాబాద్ విమానాశ్రయాన్ని కలిపే కారిడార్ను మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నిన్న పరిశీలించారు. మెట్రో ఉన్నతాధికారులతో పాటు ఇంజినీరింగ్ నిపుణులతో కలిసి 14 కిలోమీటర్ల మార్గాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు . నాగోలు - ఎయిర్ పోర్ట్ మార్గంలో ప్రస్తుతం ఉన్న నాగోల్ స్టేషన్కి దగ్గరలో ఎల్బీనగర్ వైపు కొత్తగా మెట్రోస్టేషన్ ను నిర్మించనున్నారు . ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఆ రెండుస్టేషన్లని కాన్కోర్స్ లెవల్లో కలుపుతూ విశాలమైన స్కైవాక్ నిర్మాణం చేపట్టాలని ఎండీ ఆదేశించారు . మెట్రోస్టేషన్ల స్థల ఎంపిక, స్టేషన్ పేర్లను ఖరారు చేసేముందు స్థానిక ప్రజలు , ట్రాఫిక్ పోలీసులను హెచ్ఎఎమ్ఎల్ అధికారులు సంప్రదించాలని ఎన్ వి ఎస్ రెడ్డి ఆదేశించారు.
(DESK)

**నర్సయ్య గౌడ్**

నిజాయితీ పాలన కోసం బిజెపికి ఓటేయాలని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు . పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బచ్చన్నపేట మండలం సాల్యపూర్, లింగంపల్లి, కొన్నే, బచ్చన్నపేట, కట్కూరు గ్రామాలలో ఆయన నిన్న రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు . దేశానికి బిజెపి అవసరం ఎందుకు ఉందో ఆయన వివరించారు దేశ ప్రధానిగా నరేంద్రమోడీ లేని పరిస్థితిని ఊహించుకునేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు.
(PTC)